ప్రజాశక్తి

బుధవారం 26 జులై 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వీడని ముసురు

- వారం రోజులుగా మార్పులేని వాతావరణం
- పొలాలను తలపిస్తున్న రహదారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలను ముసురు వెంటాడుతోంది. రోజులుగా ఇదే వాతావరణం నెలకొంది. బుధవారం నుంచి శనివారం వరకు జల్లులు, ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తుండగా ఆదివారం నుంచి వర్షాలు పుంజుకున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వివిధ ప్రాంతాల్లో మూడ్రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నాన్పుడు వర్షాలతో పలు కాలనీల్లో రహదారులు బురదమయంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పొలాలను తలపిస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.

గుంటూరులో కుండపోతగా వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై వర్షం నీరుపారింది. కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెల్టాలో అధికంగా వర్షాలు కురుస్తుండటంతో 10 రోజుల క్రితం వెద పద్ధతిలో సాగు చేసిన వరి పైరునీట మునిగి నష్టం

గుంటూరు నగరం దుర్గానగర్ యానాది కాలనీలో నిలిచిన నీరు

వాటిల్లుతోంది. కాల్వలకు మరమ్మతులు లేక పొలాల్లోనీరు కాల్వలలోకి వెళ్లడం లేదు. కాల్వలు సరిగా లేక కాల్వల్లో పారాల్సిన నీరు పొలాల్లోకి చేరుతుండడంతో పైర్లు ఎక్కువ రోజులు నీటిలో నాని నష్టం కలుగుతుందని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా కొల్లిపర, తెనాలి, చేబ్రోలు, పొన్నూరు, దుగ్గిరాల ప్రాంతాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. తాడేపల్లి 33.8 మిల్లీ మీటర్లు, తాడికొండ 32.2, తుళ్లూరు 31.4, మంగళగిరి 30, వట్టిచెరుకూరు 22.4, క్రోసూరు 19.4 మిల్లీ

▶ 2లో

ఐతానగర్ శివారులో ముంపునకు గురైన వరి పొలాలు

మళ్లీ మునిగిన పొలాలు

- ఆదిలోనే రెండుసార్లు నష్టపోయిన రైతులు
- రబీ నష్టానికి ఇంకా జమవ్వని పరిహారం

ప్రజాశక్తి-తెనాలి

ఎడతెరిపి లేని భారీ వర్షాలకు పొలాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఖరీఫ్ ప్రారంభంలోనే వరుసగా రెండుసార్లు పొలాలు ముంపుకు గురవడంతో వెద పద్ధతిలో వరి సాగుకు శ్రీకారం చుట్టిన రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. రబీలో జొన్న, మొక్కజొన్న పరిహారమే దక్కని రైతులు, ఖరీఫ్‌లోనూ నష్టాలు తప్పడం లేదని తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఖరీఫ్ రైతులకు తీవ్ర వేదనను మిగిల్చింది. వరి సాగు చేస్తున్న రైతులు అధిక శాతం వెద పద్ధతిని ఎంచుకున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం దాదాపుగా తెనాలి మండలంలో 1852 ఎకరాల్లో ఇప్పటికే వెద పద్ధతిలో వరి సాగు చేశారు. అయితే ఈ పొలాల్లో భారీగా నీరు చేరడంతో వరి మొలకెత్తే పరిస్థితి లేదని, కొన్ని పొలాల్లో మొలకలు కూడా ఉరకెత్తిపోతాయని రైతులు చెబుతున్నారు. దాదాపు 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికే ఒక దఫా పొలాలు ముంపుకు గురయ్యాయి. వర్షపు నీరు బయటకు పోయిన తరువాత మరోమారు కొందరు రైతులు వెద పెట్టారు. ఇప్పుడు అదికూడా నీటిపాలైంది. ఇప్పటికే కొందరు ఎకరానికి దాదాపు రూ.8 నుంచి రూ.10 వేల వరకు వెచ్చించగా, రెండు సార్లు వెద పెట్టిన రైతులు దానికి రెట్టింపు వెచ్చించారు. అంతా నీటిపాలైందన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే రబీలో జొన్న మొక్కజొన్న చేతికొచ్చే సమయంలో భారీ వర్షాలకు పంట తడిసిపోయింది. అధికారులు తూతూ మంత్రంగా పరిహారం అంచనా వేశారు. దానికి సంబంధించి పరిహారం చెల్లించినట్లు ప్రభుత్వం చెబుతున్నా రైతుల ఖాతాల్లో మాత్రం

▶ 2లో

30న సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర ట్రేడ్ యూనియన్ల సంయుక్త పిలుపులో భాగంగా ఈనెల 30వ తేదీన విజయవాడ, సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్న కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు పోస్టర్‌ను స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో పలు సంఘాల నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. పంటలన్నింటికీ సమగ్ర పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ఇవ్వాలని, విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ పంపుసెట్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగించటాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పంట రుణాలను రద్దు చేయాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టాన్ని ఆమోదించి, రైతుల ఆత్మహత్యలు నివారించాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఢిల్లీ రైతు ఉద్యమంలో చనిపోయిన 750 రైతు కుటుంబాలకు, లఖింపూరి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలకు సహాయం అందించాలని, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలని తదితర డిమాండ్లతో జరుగుతున్న ఈ సదస్సులో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కంచుమాటి అజయ్‌కుమార్, కె.రంగారెడ్డి, పి.శివాజీ, యు.గానిరాజు, వి.నరసింహారావు, కె.రాజశేఖర్‌రెడ్డి, కె.శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరావు, ఇ.అప్పారావు, బి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, కృష్ణ, పాల్గొన్నారు.

లోపలి పేజీల్లో

సామూహిక అత్యాచారం ఘటనలో కఠిన చర్యలు
బాధిత బాలికకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ పరామర్శ

మణిపూర్ ఘటనలకు నిరసనల వెల్లువ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

THE SALVATION ARMY EVANGELINE BOOTH HOSPITAL

PONNURU, NIDUBROLU. ICT

Applications are invited for the following posts

(1) MAINTENANCE INCHARGE
(2) INSURANCE CUM ACCOUNTANT
(3) PHARMACIST (4) LIBRARIAN (5) STAFF NURSES

SALARY IS NEGOTIABLE

INTERESTED CANDIDATES CAN SEND THEIR RESUMES TO
ebhadnidubrolu@gmail.com OR
Contact Administrator for further details .

Ph : 79814 81724

నందివెలుగు-గుంటూరు మార్గంలో కొలకలూరులో దెబ్బతిన్న రోడ్డు

తెనాలి-సిరిపురం మార్గంలో దెబ్బతిన్న రోడ్డు

మళ్లీ మునిగిన పొలాలు

(మొదటి పేజీ తరువాయి)

జమకాలేదని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించినా సరైన సమాధానం లేదని రైతులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌లోనూ మరలా దెబ్బతినటం రైతులకు మింగుడు పడటం లేదు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

పూర్తిగా దెబ్బతిన్న రోడ్లు..

వర్షాలకు రోడ్లు జలమయమయ్యాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పట్టణ పరిసర ప్రాంతాల్లో రోడ్లు దీర్ఘకాలికంగా మరమ్మతులకు నోచక అస్తవ్యస్తంగా ఉండగా తాజా వర్షాలతో తెనాలి–సిరిపురం మార్గంలో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. నందివెలుగు–గుంటూరు మార్గంలోనూ కొలకలూరు జూబిలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద, కొలకలూరు కూడలి, ఖాజీపేట కూడలిలో పెద్ద ఎత్తున గోతులు ఏర్పడ్డాయి. గోతుల్లో వర్షపు నీరు చేరింది. దీంతో గోతులు అర్థంకాక వాహన చోదకులు ప్రమాదాలకు గురౌతున్నారు. కార్లు అయితే గోతుల్లో పడి బంపర్లు, సంపు దెబ్బతిని వాహనాల యజమానులు లబోదిబో మంటున్నారు.

బటన్ నొక్కటమే..ప్రయోజనం లేదు..

మేకల చిట్టిబాబు, కౌలు రైతు, ఐతానగర్

రబీలో జొన్న, మొక్కజొన్న వానపాలైంది. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామన్న అధికారులు ఏదో తూతూ మంత్రంగా కొనుగోలు చేశారు. దానికి సబంధించి పరిహారం చెల్లింపు అంటూ అనంతపూర్‌లో సిఎం బటన్ నొక్కినా ఇప్పటికీ ఖాతాల్లో సొమ్ము జమకాలేదు. వ్యవసాయ కమిషనర్‌ను కలిసినా కచ్చితమైన సమాచారం లేదు. ఇప్పుడు ఖరీఫ్ ప్రారంభంలోనే నష్టాలు ఎదురయ్యాయి. జొన్న మొక్కజొన్న పరిహారమే చెల్లించని ప్రభుత్వం ఖరీఫ్ నష్టాన్ని ఏం పరిగణనలోకి తీసుకుటుందో?

రైతులకు నష్టమే

జి.ప్రేమ్‌సాగర్, ఏవో, తెనాలి

ఖరీఫ్‌లో రైతులు వరుసగా రెండుసార్లు నష్టపోయారు. మొత్తంగా తెనాలి మండలంలో ఇప్పటికి 1852 ఎకరాల్లో రైతులు వెద పద్ధతిలో వరి సాగుకు శ్రీకారం చుట్టారు. 15 రోజుల క్రితం భారీ వర్షాలకు వెద పెట్టిన వరి కొన్నిచోట్ల దెబ్బతింది. తిరిగి దుక్కిదున్ని రైతులు మరలా విత్తనాలు చల్లారు. అయినా ఈ వర్షాలకు అదికూడా ముంపుకు గురైంది.

సర్పంచ్‌ల ఉద్యమానికి మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వచ్చేనెల 10వ తేదీన అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డి.పురంధేశ్వరి అన్నారు. 17న రాష్ట్ర స్థాయిలో విజయవాడలో భారీ ఆందోళన చేస్తామన్నారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన జోన్ సమావేశానికి హాజరైన పురంధేశ్వరిని కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, జాతీయ కార్యదర్శి, ఎపి సహ ఇంఛార్జి సునీల్ దియోధర్ మాట్లాడారు.

సురక్ష క్యాంపుల్లో 3283 ధ్రువపత్రాలు అందజేత

పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన సురక్ష క్యాంపుల్లో 3283 మందికి ధ్రువపత్రాలు అందచేశారు. శ్రీనివాసరావుతోట, చంద్రమౌళినగర్, శ్రీనగర్, వసంతరాయపురం, రామనామక్షేత్రం, తదితర ప్రాంతాల్లో సురక్ష క్యాంపులు జరిగాయి. స్థానిక రామనామక్షేత్రం 3వ లైన్‌లో జరిగిన సురక్ష క్యాంపులో మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని చేపట్టిన సురక్ష క్యాంప్‌లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మేయర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకట రమణ, గేదెల నాగరంగమని రమేష్, సాదు ఉమామహేశ్వరి రాజేష్, డిప్యూటి కమిషనర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. శ్రీనగర్, వసంతరాయపురంలో జరిగిన క్యాంపులో ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్.సజిల, నాయకులు నూరి ఫాతిమా, అధికారులు హాజరయ్యారు. కార్పొరేటర్లు పి.అంబేద్కర్, డి.వంశీ, డిప్యూటి కమిషనర్లు వెంకటకృష్ణయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

స్థానిక 12వ సచివాలయంలో పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో 21వ వార్డు మాజీ కౌన్సిలర్ నయీమ్ బాషా మాట్లాడారు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ గాయత్రి, సచివాలయ కన్వీనర్లు షేక్ కరిముల్లా, సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నూరులో ధ్రువపత్రాలు ఇస్తున్న కౌన్సిలర్ తదితరులు

మంగళగిరిలో పత్రాలు ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి - మంగళగిరి

జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలు బహుళ ప్రయోజనాలు పొందొచ్చని కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కె.హేమమాలిని అన్నారు. పట్టణంలోని 14, 15 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా అసిస్టెంట్ కమిషనర్ విఎం లక్ష్మీపతిరావు, రెవెన్యూ అధికారి ఎం.బాబురావు, పట్టణ ఎస్ఐ బి.మహేంద్ర, పట్టణ జేసీఎస్ ఇన్‌ఛార్జి ఎమ్‌డి ఫిరోజ్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో మందులు, పరీక్షలు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక గణపతినగర్‌లోని ఇందిరానగర్ యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.అనూష సూచించారు. వర్షాకాలంలో పలు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అవి రాకుండా తీసుకోవాల్సిన లక్షణాలు, వ్యాధుల లక్షణాలపై ఆస్పత్రిలో మంగళవారం వివరించారు. వర్షాకాలంలో మలేరియా, టైఫాయిడ్, డెంగీ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తరుచుగా వస్తాయన్నారు. అధిక టెంపరేచర్, ఒళ్లు నొప్పులు, జలుబు, గొంతు నొప్పి, శరీరంపై దద్దుర్లు రావడం, విరోచనాలు, వాంతులు, నీరసం అవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల రకరకాల క్రిములు భూమి నుండి బయటికి వస్తాయన్నారు. వర్షాలతో బ్యాక్టీరియా విస్తరించి ఆహారం కలుషితమై వాంతులు, విరోచనాల వంటి సమస్యతో జీర్ణ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని, ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని కోరారు. నిల్వ ఉంచిన నీటిలో, పూల కుండీలలో దోమల లార్వా పెరిగి డెంగీ మలేరియా వచ్చే ప్రమాదం ఉందని, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో సంప్రదించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు, పరీక్షలు హెల్త్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తం చేస్తూ ఉండాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లక్ష్యం మేరకు అందించడంతోపాటు బ్యాంకుల నుండి పంట రుణాలు అందేవిధంగా చూడాలన్నారు. ఇందుకుగాను బ్యాంకర్లతో చర్చించాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు నిర్ణీత కాలంలోగా న్యాయం చేయాలని చెప్పారు. ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. సమావేశంలో డిఆర్ఒ వినాయకం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడని ముసురు

(మొదటి పేజీ తరువాయి)

మీటర్ల వర్షపాతం నమోదైది. పల్నాడు జిల్లాలో బెల్లంకొండ 32.6, అచ్చంపేట 21, నకరికల్లు 20.6, రెంటచింతల 20.4, మాచర్ల 19.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రెండు జిల్లాల పరిధిలో అన్ని మండలాల్లో జల్లులు, ఒక మోస్తరుగా వర్షం కురిసింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి మరో మూడు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. వర్షాలు ఎక్కువ రోజులు కొనసాగితే మెట్ట ప్రాంతంలో పొలాల్లో నిలిచిన నీరు బయటకు పోయే వరకు పైర్లు వేయడానికి వీలు కాదని, అందువల్ల సేద్యం మరికొంతకాలం వేచి ఉండాల్సి వస్తుందని చెబుతున్నారు. ముసురు వాతావరణం వల్ల ఇప్పటివరకు సాగు చేసిన పత్తిపై తెగుళ్ల ప్రభావం వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నట్టు కన్పిస్తున్నా పల్నాడు జిల్లాలో మాత్రం ఇప్పటివరకు ఆశాజనకమైన వర్షం కురవలేదు. జూన్‌నెలలో చాలీ చాలకుండా వర్షంకురవగా జులైలో కూడా ఇప్పటి వరకు అదేపరిస్థితి నెలకొంది. జూన్‌లో గుంటూరు జిల్లాలో 97.1 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 105 మిల్లీ మీటర్లు నమోదైంది. జులైలో 164 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా ఇప్పటికే 212 మిల్లీ మీటర్లు నమోదైంది. పల్నాడుజిల్లాలో జూన్‌లో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్లు, జులైలో 131 మిల్లీ మీటర్లకుగాను సోమవారం వరకు 78.2 మిల్లీ మీటర్లు నమోదైంది.

రాజధానిలో సిఎం అసత్యాలు : టిడిపి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధానిలో సిఎం జగన్ అసత్యాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. గుంటూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజధానికి 4 వేల ఎకరాలకు పైగా ఇచ్చిన అసైన్డ్ రైతులు పేదలు కాదా అని ప్రశ్నించారు. వీరికి ఎందుకు కౌలు ఇవ్వడంలేదన్నారు. టిడిపి హయాం నుండి రూ.2500 పెన్షన్ తీసుకుంటున్న పేదలకు సకాలంలో పింఛన్లు పెంచుతామన్నా హామీ ఏమైందన్నారు. టిడిపి 5024 టిడ్కో గృహాలను పేదలకు కట్టించిందన్నారు. హైకోర్టులో తీర్పు రాకుండానే విజయం సాధించినట్టు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అమరావతిని ఎడారి, శ్మశానం, మునిగిపోతుంది అన్న ప్రాంతంలో ఎలా పేదలకు ఇళ్ళు స్థలాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు డి.రాజామాస్టారు కె.శివరామయ్య, జి.మధుసూదనరావు, ఎన్.ఓంకార్, బి.రామారావు, టి.ప్రసన్నకుమార్, జానీ బేగం, టి.సురేంద్ర, వై.సాంబశివరావు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగంలో పరిశోధన చేసిన తెలికెపల్లి శ్రీనివాస్‌కు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి మంగళవారం తెలిపారు. రీసెర్చ్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎ.గంగాధర్‌రావు వ్యవహరించారు.

శుభ్రం చేసిన ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ : మండల కేంద్రమైన పెదనందిపాడులోని పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలను స్థానిక ఆటో డ్రైవర్లు పికేసీ పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సలోమాన్, అంకమ్మ, కోటయ్య, శామ్, రత్నం, వర్మ, రత్నరాజు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలోని ఓ కాలేజీలో చదివే పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సౌరదీప్ చౌదరి అనే విద్యార్థి మంగళ వారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సౌరదీప్ చౌదరి భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యార్థి మృత దేహాన్ని తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ మార్చురికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

'జగనన్న సురక్ష' క్యాంప్‌లో 482 ఫిర్యాదులు

ప్రజాశక్తి-అచ్చంపేట

ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందించటమే జగనన్న సురక్ష చేయమని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు అన్నారు మంగళవారం అచ్చంపేట -1 సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసినజగనన్న సురక్ష క్యాంప్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జగనన్న సురక్ష స్పెషల్ క్యాంప్‌లో లబ్దిదారుల నుంచి 482 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఇన్కమ్ సర్టిఫికెట్ -198, క్యాస్ట్ సర్టిఫికెట్-198 నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు అధికారులు చుట్టూ తిరిగే శ్రమ తగ్గుతుంద న్నారు. డబ్బు, సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం సర్పంచ్ కంబాల వీరబాబు జడ్పిటిసి తుమ్మ విజయ ప్రతాప్ రెడ్డి బి కష్ణా నాయక్, సాతర్ల శ్రీనివాసరావు, జానీ చిలకా చంద్రయ్య, వాలంటరీలో గ్రామస్తులు పాల్గొన్నారు

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	34,959
మిర్చి ఎగుమతి	:	34,777
మిర్చి నిల్వ	:	10,115

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 25,000
నెం.5	18,000 - 19,000
273	15,500 - 17,000
341	11,500 - 21,000
4884	12,500 - 12,500
సూపర్10	12,500 - 12,500
నాన్ ఎసి	
తేజ	9,000 - 23,800
బడిగి	13,000 - 25,000
దేవనూరు డీలక్స్	20,000 - 20,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	16,000 - 22,700
నెం.5	23,000 - 23,500
273	18,500 - 19,500
341	15,000 - 21,500
తేజ	12,000 - 23,700
బడిగి	21,000 - 25,500
దేవనూరు డీలక్స్	18,000 - 18,500
తాలుకాయలు	5,000 -12,500

రోడ్డు ప్రమాదంలో ఇంటర్మీడియట్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఘటనా స్థలంలో విద్యార్థి పెద్దిరాజు మృతదేహం

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన రొంపిచర్ల మండలంలో అద్దంకి-నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి మార్గంలో సంతగుడిపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సంతగుడిపాడుకి చెందిన తమ్మిశెట్టి పెద్దిరాజు (17) విప్పర్ల నుండి తన గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. సంతగుడిపాడులోని పరగటిచర్ల అడ్డరోడ్డు వద్దకు రాగానే వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో కిందపడి తీవ్ర గాయాలు పాలైన పెద్దిరాజు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన జరిగిన వెంటనే గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కాగా మృతుడు గత ఏడాది పదవతరగతి పూర్తి చేశాడు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మతుడికి ఒక సోదరుడు, తల్లిదండ్రులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు,. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సిహెచ్ సురేష్ బాబు తెలిపారు.

గుంటూరు - అమరావతి రహదారిపై

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండల పరిధి గ్రామాల్లో ప్రమాదాల నివారణ కోసం గుంటూరు - అమరావతి రహదారి పైన మంగళవారం ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందని అమరావతి సీ.ఐ ఏ.వి బ్రహ్మం తెలిపారు. 14వ మైలు, లేమల్లె, ఎండ్రాయి, నరుకుళ్ళ పాడు వద్ద రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించడం కొరకు ఈ ప్రమాద సూచిక బోర్డులను రహదారి పై ఏర్పాటు చేసి, రాత్రి సమయంలో కూడా వాహన చోదకులకు కనిపించే విధంగా వాటిపై రేడియం స్టిక్కర్లను అతికించడం జరిగిం దన్నారు. గుంటూరుకు చెందిన అమత హాస్పిటల్స్ యాజమాన్యం వారు 10 ప్రమాద సూచిక బోర్డులను వితరణ చేశారని,అమరావతి పోలీస్ స్టేషన్ తరపున అమత హాస్పిటల్ యాజమాన్యానికి దన్యవాదాలు తెలియజేసినట్లు సీ.ఐ బ్రహ్మం తెలిపారు. ఈకార్యక్రమంలో అమరావతి ఎస్ఐ నాగేంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు దేవాలయ భూముల వేలం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని రెంటాల గ్రామంలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయ భూముల వేలం పాటలు నేడు నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ ఈవో గాదె రామిరెడ్డి తెలిపారు. ఎవరైనా వేలం పాటలు పాడుకోవచ్చన్నారు మొత్తం 30 ఎకరాల 10 సెంట్లు ఉందన్నారు.

పల్నాడు దుర్భిక్ష నివారణ పథకం మొదలు పెట్టేదెప్పుడు?

ప్రజాశక్తి-రాజుపాలెం

పలనాడు దుర్భిక్ష నివారణ పథకం మొదలు పెట్టేది ఎప్పుడని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవ యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్నా,గోదావరి నదుల అనుసంధానం ద్వారా హరిచంద్రపురం నుండి నకరికల్లు వరకు నాగార్జున సాగర్ కాలువకు 15,500 క్యూసెక్కుల నీటిని తరలించాలన్న ఉద్దేశ్యంతో ఆరు వేలకోట్ల రూపాయల బడ్జెట్ తో 11 కిలోమీటర్ల పైపులైను 56 కిలోమీటర్లు కాలవ ద్వారా అప్పటి ప్రభుత్వం మొదలు పెట్టిందన్నారు.దాదాపు తొమ్మిది లక్షల ఎకరాలకు సాగర్ ఆయకట్టు కింద రెండు పంటలు పండే విధంగా ఉండాలని దీని మొదలుపెట్టిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకం పేరుమార్చింది తప్ప చేసింది ఏమిలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అంబటి రాంబాబు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా ఉండి కనీసం కాలువలో నాచు కూడా శుభ్రం చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.

బహిరంగ ప్రకటన

విడుదల హరిచంద్ర ప్రసాద్ అను నేను 20-7-2023 తేదీన నా ఖాళీ స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు నెంబరు.. 445/2004 అను దస్తావేజులను ఫోటో స్టాట్ నిమిత్తం బ్యాగ్లో పెట్టుకుని నా ఇంటి వద్ద నుంచి బయలుదేరి మోటారు సైకిల్‌పై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు పోయి చూచుకొనగా నా ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉన్న బ్యాగ్ పోయినది. కావున ఎవ్వరికి అయినను నా బ్యాగ్ దొరికినచో నా సెల్ నం. 9440263805 ఫోన్ ద్వారా తెలుపు గలరు. లేదా నా అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

నా అడ్రస్సు..
విడుదల హరిచంద్ర ప్రసాద్,
తండ్రి వెంకట రాయుడు.,
డోర్ నం.37-237., పురుషోత్తమ పట్టణం.,
చిలకలూరిపేట., పల్నాడు జిల్లా-522616.
సెల్ నం.9440263805

నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జివారికోర్టు, సత్తెనపల్లి
ఐ.ఎ.నెం:1383/2022 ఇన్ ఓ.యస్.నెం.497/2016

బిట్వీన్:
పిల్లి యశోదమ్మ వగైరా ...పిటీషనర్స్-వాద్లు
మరియు
కురగుంట్ల దేవదాసు (లేటు)
కురగుంట్ల ఇమానియల్ వగైరా
...రెస్పాండెంట్స్-ప్రతివాదులు

టు
R7 పినపె విజయలక్ష్మి భర్త ధర్మరాజు,
ప్లాటు నెం: A5/18, ప్రశాంతనగర్, నర్సరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు అనేక మార్లు కోర్టు నుండి నోటీసులు పంపిననూ తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చమని కోరినందున, ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. పై పిటీషనులో నీ హాజరు కొరకు తేది:28-07-2023కి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కానీ, ప్లీడరు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల, నీ పరోక్షమందు పై నెంబరు గల పిటీషను తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి
వాయిదా ది:28-07-2023

సత్తెనపల్లి
తేది:25-07-2023

ఇట్లు
అనుమోలు జయరామ్,
పిటీషనర్స్ తరపు న్యాయవాది,
కెనరా బ్యాంకు ప్రక్కన,
సత్తెనపల్లి-522403,
సెల్:9440431162.

నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జివారికోర్టు, సత్తెనపల్లి
ఐ.ఎ.నెం:1384/2022 ఇన్ ఓ.యస్.నెం.497/2016

బిట్వీన్:
పిల్లి యశోదమ్మ వగైరా ...పిటీషనర్స్-వాద్లు
మరియు
కురగుంట్ల దేవదాసు (లేటు)
కురగుంట్ల ఇమానియల్ వగైరా
...రెస్పాండెంట్స్-ప్రతివాదులు

టు
R7 పినపె విజయలక్ష్మి భర్త ధర్మరాజు,
ప్లాటు నెం: A5/18, ప్రశాంతనగర్, నర్సరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు అనేక మార్లు కోర్టు నుండి నోటీసులు పంపిననూ తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చమని కోరినందున, ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. పై పిటీషనులో నీ హాజరు కొరకు తేది:28-07-2023కి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కానీ, ప్లీడరు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల, నీ పరోక్షమందు పై నెంబరు గల పిటీషను తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి
వాయిదా ది:28-07-2023

సత్తెనపల్లి
తేది:25-07-2023

ఇట్లు
అనుమోలు జయరామ్,
పిటీషనర్స్ తరపు న్యాయవాది,
కెనరా బ్యాంకు ప్రక్కన,
సత్తెనపల్లి-522403,
సెల్:9440431162.

నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జివారికోర్టు, సత్తెనపల్లి
ఐ.ఎ.నెం:1385/2022 ఇన్ ఓ.యస్.నెం.497/2016

బిట్వీన్:
పిల్లి యశోదమ్మ వగైరా ...పిటీషనర్స్-వాద్లు
మరియు
కురగుంట్ల దేవదాసు (లేటు)
కురగుంట్ల ఇమానియల్ వగైరా
...రెస్పాండెంట్స్-ప్రతివాదులు

టు
R7 పినపె విజయలక్ష్మి భర్త ధర్మరాజు,
ప్లాటు నెం: A5/18, ప్రశాంతనగర్, నర్సరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు అనేక మార్లు కోర్టు నుండి నోటీసులు పంపిననూ తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చమని కోరినందున, ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. పై పిటీషనులో నీ హాజరు కొరకు తేది:28-07-2023కి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కానీ, ప్లీడరు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల, నీ పరోక్షమందు పై నెంబరు గల పిటీషను తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి
వాయిదా ది:28-07-2023

సత్తెనపల్లి
తేది:25-07-2023

ఇట్లు
అనుమోలు జయరామ్,
పిటీషనర్స్ తరపు న్యాయవాది,
కెనరా బ్యాంకు ప్రక్కన,
సత్తెనపల్లి-522403,
సెల్:9440431162.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నెం.47/2023

బిట్వీన్:
రోయ్యల రామాంజి @ రామంజనేయులు ...పిటీషనర్
And
గవడకట్ల శ్రీను మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

DESCRIPTION OF THE RESPONDENTS:

1)Gavadakatla Srinu S/o Venkateswarlu, R/o Door No.1-74/1/A, Vinayaka Temple Street, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
2)Gavadakatla Venkaiah, S/o Venkateswarlu, R/o Door No.2-6, Vinayaka Temple Street, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
3)Sathikala Siva Nagu, S/o Yellipayala Kotaiah, R/o Door No.1-00, Vinayaka Temple Street, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
4)Shaik Haimambi @ Bandar, W/o Shaik Badesa, R/o Door No.1-55, Vinayaka Temple Street, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
5)Shaik Saidulu, S/o Shaik Janu, R/o Door No.1-47, Near Rice Mill, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
6)Shaik Shafi, S/o Shaik Mabu Saheb, R/o Door No.1-64, Near Peerla Chavadi, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
7)Sathikala Venkata Swami, S/o Yellipayala Kotaiah, R/o Door No.2-165, Near Danda Chinnabbai Statute, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
8)Ganta Nageswara Rao, S/o Lakshmi Koti, R/o Door No.2-180, Near Brahmam Gaari Temple, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
9)Ambati Srinu, S/o Mallikarjuna Rao, R/o Door No.2-168, Yerakala/ST Colony, Behind School, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
10)Gurram @ Kavuri Pedda Baji, S/o Tirapati Swami, R/o Door No.2-152, Baji Fertilizers Shop, Behind School, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
11)Baina Veera Nagaiah, S/o Nagabhushanam, R/o Door No.2-157, Behind Street of Chinnabbai Statute, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
12)Chimata Mangamma, W/o Tirupataiah, R/o Door No.2-119, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
13)Chimata Yellamanda, S/o Tirupataiah, R/o Door No.2-119, Opp.Street to Chinnabbai Statute, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
14)Jalasutrapu Nageswara Rao, S/o Bhushaiah, R/o Door No.2-117, Opp.Street to Chinnabbai Statute, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
15)Ganjanaboyina Brahmaiah, S/o Mallaiah, R/o Door No.2-25, Near Brahmam Gaari Temple, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.
16)Maddeboyina Bhavani, W/o Adinarayana, R/o Door No.2-117, Near Brahmam Gaari Temple, Chagallu Village, Nekarikallu Mandal, Palnadu District.

పై నెంబర్ ఇన్‌సాల్వేన్సీ పిటీషన్‌లో రెస్పాండెంటులకు పిటీషనర్ ఇవ్వవలసిన బాకీలు చెల్లించలేని పరిస్థితులలో ఉండి, సదరు పిటీషనర్ ను తనను ఇన్‌సాల్వేన్సీ ధృవీకరించమని పిటీషన్ దాఖలు చేసినందున సదరు ఇన్‌సాల్వేన్సీ పిటీషనులో చూపబడిన రెస్పాండెంటుల గాక ఇంక పిటీషనర్ ఎవరికైన ఇతరులకు బాకీలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.01-08-2023న హాజరై ఉదయం 10-30గం॥ని॥ ప్రత్యక్షంగా కానీ వారి న్యాయవాది ద్వారా కానీ హాజరై వారికీ గల ఆక్షేపణ తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు తీర్పు చెప్పబడును.

యస్.జి.యస్.పి.నాగేశ్వరరావు,
పిటీషనర్ తరపున న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా,
సెల్:9441081262

మణిపూర్ ఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

కోనూరు వద్ద నిల్వ ఉంచిన ఇసుక డంప్ పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

వైసిపి ప్రభుత్వం ఇసుక దోపిడీ : టిడిపి

ప్రజాశక్తి-అచ్చంపేట

సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా వైసిపి ప్రభుత్వం ఇసుక దోపిడీ కొనసాగిస్తోందంటూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆరోపించారు. మంగళవారం కోనూరు సమీపంలో ఇసుక అక్రమంగా నిలువ చేసిన డంపింగ్ యార్డ్‌ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు , స్థానిక నాయకులు ఇసుక బకాసురుల్లా ఉన్నారని, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక డంపింగ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కోనూరు నదిలో ఇసుక తవ్వకాలకు సంబంధించి బోట్ మెయిన్స్ సొసైటీలో ఉపాధి కోల్పోయారన్నారు. ఇష్టానుసారంగా నదిలో పొక్లెయిన్ల ద్వారా లోడింగ్ చేస్తూ కూలీల జీవనోపాధికి ఈ ప్రభుత్వం గండి కొడుతోందని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప ఎటువంటి తీసుకోకపోవడం లేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అనుమతులు లేని డంపింగ్ యార్డ్ లను స్వాధీనం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఆయన వెంట టిడిపి నాయకులు ఎన్.ఆశీర్వాదం, మాజీ జెడ్పిటిసి ఎన్.వెంకటేశ్వర్లు, చందు, టి.ఆంజనేయులు, కె.దెబ్బయ్య, ఆర్.తామస్, ఎస్.కిరణ్ ఉన్నారు

ఎం ఓ యు పత్రాన్ని అందిస్తున్న చిత్రం

సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో దంత సమస్యలకు సంపూర్ణ వైద్యం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక ఏరియా వైద్యశాలలో దంత సమస్యలతో బాధపడే రోగులకు సంపూర్ణ వైద్యం అందివ్వనున్నట్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో దంత సమస్యతో బాధపడే రోగులకు పుచ్చిపోయిన దంతాలను తీయడం, ఫిల్లింగ్ లాంటి సమస్యలకు మాత్రమే వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఇరిగిన దంతాలు, వంకర దంతాలు సరి చేయడం, క్లిప్పులు వేయడం వంటి సౌకర్యాలు ఆసుపత్రిలో లేకపోవడం వలన ప్రజలు ప్రైవేట్ వైద్యశాలలకు వెళుతుండటంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితులను గుర్తించిన మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు నేషనల్ ఒరాల్ హెల్త్ ప్రోగ్రాం కింద ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇకపై దంత సమస్యలతో బాధపడే రోగులకు అవసరమైన అన్ని వైద్య సేవలు ఇక్కడ అందివ్వనున్నామని, డాక్టర్ జెఫ్రీ ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఒప్పందపు పత్రాన్ని ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ లక్ష్మణావుకు అందజేశారు.

పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై ఆత్యాచారం, మారణ హోమాన్ని అరికట్టడంలో దేశ ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, మణిపూర్ ముఖ్య మంత్రి వెంటనే వారి పదవులకు రాజీనామా చేయాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి పేరుపోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి రిజిస్ట్రేషన్ కార్యా లయం వరకు అక్కడి నుంచి తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మణిపూర్ సంఘటన ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ లాంటిదని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ సారథ్యంలో తొమ్మిదేళ్లుగా దేశంలో మహిళలకు రక్షణ కరువైందని చెప్పటానికి మణిపూర్ సంఘటన ఉదాహరణగా నిలుస్తుందని చెప్పారు. ఈ సంఘటన జరిగి రెండు నెలలు కావస్తున్నా మోడీ సారథ్యంలోని మతతత్వ బిజెపి ప్రభుత్వం దీనిని దాచిపెట్టి, ప్రధాని విదేశీ పర్యటనలు చేయడం సిగ్గు చేటని అన్నారు. మణిపూర్‌లో ఆదివాసి మహిళలకు వెంటనే తగిన న్యాయం చేయాలని, ఈ సంఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మానవ జాతి తలదించుకునేలా జరిగిన ఇలాంటి భయంకరమైన సంఘటన పట్ల మహిళలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వెంటనే క్షమాపణ చెప్పాలని, మణిపూర్ గిరిజనులపై, ముఖ్యంగా మహిళలపై ఇటు వంటి అనాగరిక హేయమైన చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రముఖ నాయకులు మాట్లాదారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కడప మోహన్, లోక్‌సత్తా రాష్ట్ర నాయకులు భానుప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎం. రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు విసికెపి నియోజకవర్గ కార్యదర్శి ముత్తయ్య, ఎపి మహిళా చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి సిహెచ్ నిర్మల, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు పి.భారతి, సీమాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రమేష్‌బాబు, ఆటో వర్కర్స్ అండ్ ట్రాలీ యూనియన్ అధ్యక్షులు కె.రాజు, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు షేక్ బాజీ, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బయమ్మ పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

చిలకలూరిపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నకరికల్లు

మణిపూర్ లో అరాచకం సృష్టించిన ముద్దాయిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించి బాధితులకు తగిన న్యాయం చేయాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని దుయ్యబట్టారు. అనంతరం తహశీల్దార్ నగేష్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పిచ్చారావు, అప్పిరెడ్డి, కోటేశ్వరావు , రామాంజి నాయక్, ఆవుల వెంక టేశ్వర్లు, గోదా చిన్న కోటా నాయక్ పాల్గొన్నారు.

నకరికల్లులో తహశీల్దార్ నగేష్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో బంగ్లా సెంటర్ నుంచి అంబేద్కర్ బొమ్మ మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్ వరకు నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మే నెల నాలుగో తేదీన ఇద్దరు గిరిజన మహిళలపై దాడులు చేసి నగ్నంగా సజీవ దహనం చేశారని ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు టి.పద్మ, మార్తమ్మ, కృష్ణవేణి, అనంతరాములు, కె.అరుణ్ కుమారి, ఎం.కోటేశ్వరి, సిహెచ్ పద్మ, డి.వెంకటేశ్వర్లు, బి.రామారావు, వెంకట్రావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రెంటచింతలలో సిపిఐ నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మణిపూర్‌లో మారణకాండను ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించాలని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో కొనసాగుతూ 2024 ఎన్నికల్లో తిరిగి అధికారమే ధ్యేయంగా దేశంలోని అనేక రాష్ట్రాల్లో మత కల్లోలాలు రేపుతోందని విమర్శించారు. మణిపూర్ ఘటనపై పార్లమెంటులో మాట్లాడమని ప్రతిపక్షాలు నిరసన తెలియజేసి అడుగుతుంటే నోరెత్తి మాట్లాడలేని ప్రధాని ఆంతర్యం దేశ ప్రజలకు అర్థమవుతోందన్నారు. నిరసనలో పట్టణ కార్యదర్శి వి.వెంకట్ ,సిపిఐ నాయకులు యు.రంగయ్య, ఎస్కె చిన్న జాన్ సైదా, సాంసంగ్, గురవయ్య, రాంబాబు, హుస్సేన్, గౌస్ పేతురు పాల్గొన్నారు.

మాచర్లలో సిపిఐ, ఎంసిపిఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

ప్రజాశక్తి -మాచర్ల

మణిపూర్ మారణహోమానికి నిరసనగా సిపిఐ, ఎంసిపిఐల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. సిపిఐ ఏరియా కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్రహం లింకన్, పట్టణ కార్యదర్శి ఎం.బాబు రావు, రాము, నర్రా రంగ స్వామి, టి.మరియదాసు, చంద్రయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కేతావత్తు రంగనాయకులు, జె.శ్రీనివాసరావు, ఎం.లాజరు, వీరస్వామి పాల్గొన్నారు

సాగుకు పదునైన వర్షం

ప్రజాశక్తి -మాచర్ల

వ్యవసాయ తరుణం మించిపోతుంది. సాగు చేయాల్సిన రైతు నిన్నటి వరకు ఆకాశం వైపు చూస్తున్నాడు. సోమ, మంగళవారాలలో మాచర్ల పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షంతో రైతు ముఖంలో ఆనందం కనిపిస్తోంది. దుక్కి దున్నేందుకు, సాగు చేసుకునేందుకు పదునైన వర్షం పడటంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు. మాచర్ల మండల పరిధిలో మొత్తం 10 వేల హెక్టార్ల సాగు భూమి ఉంది. ఇందులో 3 వేల హెక్టార్లు నాగార్జునసాగర్ కుడికాలువ కింద ఆయకట్టు భూమి, కాలువ నీరు వస్తే వారంతా వరి సాగు మొదలుపెడతారు. మిగిలిన 7 వేల హెక్టార్ల భూమిలో అధికంగా పత్తి, మిర్చి సాగు చేస్తుంటారు. సుమారు 4 వేల హెక్టార్ల మేరకు పత్తి, మరో 3 వేల హెక్టార్లలో మిర్చి, కంది ఇతర పంటలు సాగు చేస్తారు. ఈ ఏడాది ఇప్పటి వరకు బోర్ల కింద కొద్ది శాతం రైతులు సాగు మొదలు పెట్టారు. 300 హెక్టార్లలో పత్తి వేసినట్లు తెలుస్తోంది. సోమ, మంగళవారాలలో పడిన వర్షాలు ముందస్తు పత్తి వేసిన రైతులకు కూడా ఎంతో ఉపయోగకరం. దాదాపు 80 శాతం మంది రైతులు ఇప్పటి వరకు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సందర్భంగా ఎఒ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ వర్షం రైతులకు ఎంతో ఉపయోగకరమని, రైతులు సాగు పనులు ప్రారంభించవచ్చని చెప్పారు.

ఎడతెరిపి లేని వర్షాలు

418.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పల్నాడు జిల్లాలో సోమవారం నుండి మొదలైన వర్షం మంగళ వారం తెల్లవారుజామున ఉధృతి పెరిగింది. మంగళవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాలు కురవడం పట్ల పల్నాడు జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా పల్నాడు జిల్లాలో 418.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

రొంపిచర్ల మండలం రెడ్డిపాలెంలో సిమెంట్ రోడ్డుపైకి వచ్చిన వర్షపు నీరు

గుంటూరులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

తెనాలిలో సిపిఎం, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

మణిపూర్‌లో హింసపై పార్లమెంట్‌లో చర్చించాలి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

మణిపూర్‌లో జాతి వైషమ్యాలు, మహిళలపై అత్యాచారాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శనలు చేశారు. ఇందులో భాగంగా గుంటూరులో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు), ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కోర్టు మెయిన్‌గేటు నుండి గుర్రం జాషువా విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. సీనియర్ అడ్వకేట్ చెరుకూరి సత్యనారాయణ, రుక్మిణి, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు జి.శేషగిరిరావు మాట్లాడుతూ మణిపూర్ హింసపై పార్లమెంట్‌లో చర్చించాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సిద్దా సత్యనారాయణ, నందకుమారి, జె.నరసింహారావు, సురేష్, అనురాధ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

సిపిఎం, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక అన్నాబత్తుని పుర వేదిక నుంచి ప్రారంభమైన ప్రదర్శన మెయిన్ రోడ్డు మీదుగా గాంధీ చౌక్ వరకు కొనసాగింది. సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్ మాట్లాడుతూ మణిపూర్లో 85 రోజులుగా దమనకాండ కొనసాగుతోందని, మహిళల మానప్రాణాలను కాపాడలేని మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని, అక్కడి పరిస్థితిని గమనించి కూడా మౌనంగా ఉన్న ప్రధాని మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దుర్మార్గానికి ప్రతీకగా మణిపూర్ ఘటనలు నిలిచాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, గౌరీ, మాధవి, సునీత పాల్గొన్నారు

కొల్లిపర మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాలు సంయుక్తంగా నిరసన ర్యాలీ నిర్వహించాయి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన కూడా మణిపూర్ అల్లర్లపై పెదవి విప్పకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.చంద్రశేఖర్, ఎఐటియుసి నాయకులు బాలస్వామి, రైతు సంఘ నాయకులు ఎం.సాంబశివరావు, నాయకులు ఎం.రమేష్, జి.సుందర్రావు పాల్గొన్నారు.

తెనాలిలో కోర్టు ప్రాంగణం వెలుపల బార్ అసోసియేషన్ నిరసన వ్యక్తం చేసింది. అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాల్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో పలువురు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని, హత్యలు, మహిళలపై అత్యాచారాలు, దోపిడీలు జరుగుతున్నా కనీసం అక్కడి అధికార యంత్రాంగం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూర్లో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని పాస్టర్ల సమావేశం స్థానిక ఎస్సీ కాలనీలోని చర్చి వద్ద నిర్వహించగా దుగ్గిరాల మండలం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఉన్నం సురేష్ కుమార్ మాట్లాడారు. మారణకాండలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈనెల 31వన మండలంలోని అన్ని గ్రామలకు చెందిన ప్రజలతో దుగ్గిరాలలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పాస్టర ఫెలోషిప్ సెక్రెటరీ జె.విజయరాధ, సిహెచ్.బుజ్జి, గౌరవాధ్యక్షులు జాన్ మిల్టన్, సుబ్బారావు, సుందర్‌సింగ్, యు.రాజశేఖర్, ఎంపిటిసి ఎం.అరుణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

బహుజన సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శాంతిర్యాలీ చేశారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మలమడుగు నిరీక్షణరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.కిషోర్, మండల అధ్యక్షులు చుక్క కిషోర్ మాట్లాడారు.

కొల్లిపరలో నిరసన ర్యాలీ

తెనాలిలో కోర్టు ప్రాంగణం వెలుపల నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

పొన్నూరులో

జిజిహెచ్‌లో మరో 10 ఓపీ కేంద్రాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రాలను గణనీయంగా పెంచుతున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. గుంటూరుతో పాటు అయిదారు జిల్లాల నుంచి ఎక్కువ మంది రోగులు వస్తుందటంతో రద్దీ ఎక్కువై ఆస్పత్రి కిట కిటలాడుతోందని, రోగులు ఎటు నుంచి ఎటు వైపు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఓపీ రిజిస్ట్రేషన్‌కేంద్రం వద్ద రద్దీని నియంత్రించేందుకు వీలుగా మహిళలు, పురుషులకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిరుయోగం పడి ఉన్న ద్విచక్ర వాహన షెడ్డును తగు మార్పులు చేసి పది రిజిస్ట్రేషన్ కేంద్రాల ఏర్పాటుకు ఇంజినీరింగ్ శాఖ అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఒక్కొక్కటి 6 అడుగుల వెడల్పు, 5 అడుగుల పొడవుతో ఓపీ గది ఏర్పాటుకు ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న సామగ్రితో తక్కువ ఖర్చుతో పనులు చేయాలని ఇంజినీరింగ్ శాఖాధికార్లకు సూచించగా వారు అంగీకరించినట్లు చెప్పారు. ఓపీ వేళలనూ మార్చామని, ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓపి రిజిస్ట్రేషన్ ఉంటుందని తెలిపారు.

ఓపీ కేంద్రం పరిశీలనలో భాగంగా సిబ్బందితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

పంచాయతీలు, సర్పంచ్‌ల సమస్యలపై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

పంచాయతీలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం ఉదయం 10 గంటలకు గుంటూరు రామన్నపేట 1వ లైనులోని జనచైతన్యవేదిక హాల్లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జనచైతన్యవేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రౌండ్‌టేబుల్‌కు వివిధ పంచాయతీ సర్పంచ్‌ల సంఘాల నాయకులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, చిలకలపూడి పాపారావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆర్‌విఆర్ అండ్ జెసి అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.కిషోర్ చౌదరి

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి మెకానికల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.కిషోర్ చౌదరికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది ఫిజికల్, మెకానికల్ అండ్ ధర్మల్ ప్రాపర్టీస్ ఆఫ్ అరేకా ఫైబర్ అండ్ కోకోనట్ షెల్ పౌడర్ రీన్ఫోర్స్ ఎపోక్సీ కాంపోజిట్' అంశంపై కళాశాల మెకానికల్ విభాగాధిపతి డి.వి.వి.కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో కిషోర్ పరిశోధన చేశారు. పిహెచ్‌డి పట్టా పొందిన సందర్భంగా కిషోర్‌ను కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కె.కృష్ణప్రసాద్, డైరెక్టర్లు డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కె.రవీంద్ర, మెకానికాల్ విభాగాధిపతి కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న మాణిక్య వరప్రసాద్

పీడిత వర్గాల ఆత్మవిశ్వాసం 'ఉసా'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పీడితవర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నింపిన ఉద్యమ నేత ఉప్పుమాములూరి సాంబశివరావు (ఉసా) అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు అన్నారు. సాంబశివరావు సంస్మరణ సభ స్థానిక పాత గుంటూరులోని నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు టి.నరసింహారావు అధ్యక్షత వహించారు. తొలుత సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సాంబశివరావు రచనలను ప్రజల్లోకి తీసుకళ్లడం ద్వారా ఆయన సిద్ధాంతాలకు ఊపిరి పోసిన వాళ్లమవుతామని అన్నారు. అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, ప్రముఖ కవి, గాయకులు సాహితీ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య, హైకోర్టు న్యాయవాది చందోలు శోభారాణి మాట్లాడారు. వీడితి వర్గాల విముక్తి కోసం జీవితకాలం పోరు జెండా ఎగరవేసి, పేదల పక్షాన నిలిచిన పోరాటయోధుడు సాంబశివరావు అని కొనియాడారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యు.నాగలక్ష్మి, భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రకాష్, వివిధ సంఘాల నాయకులు సుబ్బారావు, కె.జయసుధ, జె.శ్రీనివాసరావు, ఎం.శివశేషయ్య, ఎన్.నీలాంబరం పాల్గొన్నారు.

జీవో146ను అమలు చేయండి

• కౌన్సిల్ నుంచి టిడిపి కౌన్సిలర్ల వాకౌట్ • అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పనుల కోసం 2019లో ప్రభుత్వం విడుదల చేసిన 146 జీవోకి వ్యతిరేకంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ మంగళ వారం జరిగిన సాధారణ సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుండి వాకౌట్ చేశారు. ఫిబ్రవరి 14, 2019న ప్రభుత్వం ప్రకటించిన 146 జీవో ప్రకారం నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్‌పి స్థలంలో అభివృద్ధి నిర్మాణ పనులు జరగాలని కోరారు. స్టేడియం నిర్మించి చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని నాటి కౌన్సిల్ తీర్మానం ప్రకారం నిర్మాణం జరగాలని , మునిసిపల్ నిధులతో కాకుండా వ్యాపారస్తుల నుండి గుడ్‌విల్ తీసుకొని షాపులు నిర్మించి కేటాయించడం వలన సామాన్య,మధ్యతరగతి వ్యాపారులకు అన్యాయం జరుగుతుందని వివరించారు. ఈ విషయమై కమిషనర్ వెంకయ్య మాట్లాడుతూ జీవోలో ఉన్న విధంగానే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామని, అవసరమైతే పాత జీవోను మార్చి ప్రస్తుత విధానాలకు అనుగుణంగా పనులు జరిపిస్తామని చెప్పారు.

ముందుగా చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో 35 అంశాలతో కూడిన ఎజెండాలో 33 అంశాలు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమో దించారు. 17,18 అంశాలకు సంబంధించి డబ్బా స్తంభం సెంటర్‌లో అభివృద్ధి పనులకు టెండర్ వేయగా ఒకరే రావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రద్దు చేయడం జరిగిందని చైర్మన్ దస్తగిరి తెలిపారు.

వినుకొండ పురపాలక సంఘం నూతనంగా ఎన్ఎస్‌పి స్థలంలో నిర్మాణం చేపట్టనున్న షాపింగ్ కాంప్లెక్స్

లో సామాన్య మధ్యతరగతి వ్యాపారులకు అనుకూలంగా గుడ్ విల్ తీసుకోవాలని, 2019లో అప్పటి ప్రభుత్వం విడుదల చేసిన 146 జీవో ప్రకారం అబివృద్ధి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ టిడిపి, సీపీఐ, సిపిఐ ఎంఎల్, ఎంఐఎం, బీఎస్పీ తదితర పార్టీ ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టీవీ సురేష్ బాబు, షమీంఖాన్, బోదాల శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ ఆ జీవోకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.12 లక్షలు గుడ్ విల్ వసూలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. జీవో ప్రకారం పనులు చేపట్టి అందరికీ సమానంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి -మాచర్ల

మాచర్ల పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న ఓటర్ల జాబితా పనులను కమిషనర్ ఇవి రమణబాబు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ పట్టణంలో ఈ నెల 21వ తేది నుండి ఓటర్ల జాబితాతో ఇంటింటి పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో 46 పోలింగ్ స్టేషన్స్ ఉన్నట్లు తెలిపారు. వాటి పరిధిలో 46 మంది బిఎల్‌ఓలు ఓటర్ల జాబితా తనిఖీ పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో తీసివేతలు, చేర్పులు, మార్పులు అన్ని పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. బిఎల్‌ఓలపై 5గురు సూపర్‌వైజర్ల పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకారం అందించి ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిచూసు కోవాలని , సమస్యలు ఉంటే బిఎల్‌ఓలకు తెలియజేయాలని తెలిపారు.

విజయ భాస్కర్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

పల్నాడు, గుంటూరు జిల్లాల కో-ఆపరేటీవ్ సొసైటీ మార్కెటింగ్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆరికట్ల విజయ భాస్కర్ రెడ్డి కి పలు వురు నాయకులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని రైతులకు సకాలంలో రుణాలు అందించి తక్కువ వడ్డీకే బ్యాంకులు ద్వారా రావాల్సిన అన్ని రకాల సదుపాయాలను కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ చైర్మన్ వై. భాగ్యలక్ష్మి,జడ్పీ వైస్ చైర్మన్ యస్.నర్సిరెడ్డి, ఎంపీపీ బి. శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పి.కోటిరెడ్డి, సొసైటీ చైర్మన్ గురువారెడ్డి, ఎ.చంద్రారెడ్డి, సర్పంచులు ఒ.చిన్న, శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల కన్వీనర్ శేరెరెడ్డి వీరారెడ్డి, కె.రామస్వామి పాల్గొన్నారు.

నాదెండ్లలో మంత్రి రజిని ప్రచారం

ప్రజాశక్తి-నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్లలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని పాల్గొన్నారు. గడచిన నాలుగేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు ప్రజల కోసం తాను కష్టపడి పని చేస్తానని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం నాదెండ్ల లో రెండు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఎంపిపి టి.రాణి పాల్గొన్నారు.

ముగిసిన రంగస్థల, పౌరాణిక పద్య పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

మహాకవి, కవికోకిల గుర్రం జాషువా 52వ వర్ధంతి కార్యక్ర మాన్ని జాషువా సాంస్కతిక సమాఖ్య సౌజన్యంతో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి రంగస్థలం పౌరాణిక పద్య పోటీలు ముగిశాయి. అచ్చంపేటకు చెందిన నీలం వెంకటేశ్వర్లు ప్రథమ బహుమతిని కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతిని గోపువారిపాలెంకు చెందిన మురిక పూడి రత్నకుమార్, తృతీయ బహుమతిని చిలకలూరి పేటకు చెందిన లాలు నాయక్, కన్సోలేషన్ బహు మతులను మస్తాన్ రావు, ఓంకారంలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, మాజీ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు చేతులమీదుగా అందుకున్నారు.

వివక్షతపై అక్షర యుద్ధం చేసిన కవి జాషువా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వివక్షత పై అక్షరం తో అసమాన యుద్ధం చేసిన కవి కోకిల గుర్రం జాషువా అని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పుతుంబాక భవన్ లో జరిగిన గుర్రం జాషువా 52వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశరావు మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా ఆయన అనేక కవితలు,రచనలు చేసి అణగారిన వర్గాలలో చైతన్యాన్ని రగిలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అనుముల వీరబ్రహ్మం, రొంపిచర్ల పురుషోత్తం, సెగ్గెం వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, గుంటుపల్లి ఈశ్వర్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరరావు

పెదకూరపాడు మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మంగళవారం పెదకూరపాడు మం డల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పెదకూరపాడు మండలంలో జంగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదకూరపాడు మండలంలో గత పాలకులు చేయని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఈ నాలుగేళ్లలో తాము చేశామని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల సమస్యలు తీర్చి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరుస్తున్నామన్నారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, రైతులు పత్తి,మిర్చితోపాటు ఉద్యానవన పంటలు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, అన్ని గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్లు, డ్రైన్లు, బిల్డింగులు పూర్తి చేయా లని, వర్షాకాలంలో అన్ని పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి బి. మీరయ్య, యార్డు చైర్మన్ సాంబిరెడ్డి పాల్గొన్నారు.

'స్థానికత ఉన్న బిఎల్‌ఒలను తప్పించండి'

ప్రజాశక్తి - రెంటచింతల

ఓటర్ల జాబితాలో లోపాలను సరిచేయడానికి నిర్వహిస్తున్న ఇంటింటా సర్వే విధుల్లో అదే గ్రామానికి చెందిన (స్థానికత) బిఎల్‌ఒ లను విధుల నుంచి తప్పించాలని టిడిపి రైతు విభాగం పార్లమెంట్ కార్యదర్శి చెరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సొంత గ్రామాలకు చెందిన బిఎల్‌ఒలపై అధికార పార్టీ ఒత్తిడి ఉంటుందని తత్ఫలితంగా నిజమైన ఓటర్లకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. స్థానికులు కానీ బిఎల్‌ఒలతో సర్వే చేయిస్తే నిక్కచ్చిగా సాగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో జిల్లా ఎన్నికల అధికారులు త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. టిడిపి టౌన్ అధ్యక్షులు మూలి రాజారెడ్డి, మర్రి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

నాణ్యమైన విత్తనాలు, నారు అందజేయాలి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నర్సరీ నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, నాణ్యమైన నారును పెంచి రైతులకు అందజేయాలని ఉద్యాన శాఖాధికారి యన్.సురేష్ ఆదేశించారు.వెల్దుర్తి మండలంలోని సిరిగిరిపాడు, పలు గ్రామాలలో ఉన్న షేడ్ నెట్ నర్సరీలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. నర్సరీ నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనలను వారికి వివరించారు. నారును పెంచే నర్సరీ చుట్టూ ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్ కలిగి ఉండాలని, ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్ కు ఎటువంటి రం ధ్రాలు లేకుండా చూసుకోవాలని, డబల్ డోర్ కచ్చి తంగా కలిగి ఉండాలని, నర్సరీకి సంబంధించిన ఏడు రకాల రిజిస్టర్లలో పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. నర్సరీ లోపల ప్రతి బెడ్ నందు పోసిన నారు రకము, వెరైటీని , నాటిన తేదీని మొదలగు వివరాలతో బోర్డును ఏర్పాటు చేసుకొని సూచించాలన్నారు. విత్తనాల బిల్లులు, జిఒటి రిపోర్టులు తీసుకోవాలన్నారు. నర్సరీ యజమానులు పెంచేనారుకు, రైతులు తెచ్చిన విత్తనంతో పెంచే నారుకు రసీదు పుస్తకాలు విడి విడిగా ఉండాలన్నారు. నర్సరీ

యజమానులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేని వారు ఉద్యాన శాఖ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా నారు పెంచే నర్సరీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీ యజమానులు వారి నర్సరీల రెన్యువల్ లేదా కొత్తగా లైసెన్స్ తీసుకునేందుకు మాచర్ల ఉద్యాన అధికారిని సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వి.హెచ్.ఎ. శ్రావణ్, నర్సరీ యజమానులు ,రైతులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేలో వాలంటీర్లు వద్దు : కమిషనర్

అధికారులతో సమావేశమైన కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా ఓటర్ల జాబితాకి సంబంధించి డోర్ టు డోర్ సర్వేను బిఎల్‌ఓలు ప్రణాళికాబద్ధంగా నిర్దేశిత ఎన్నికల సంఘం సూచనల మేరకు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. కమిషనర్ తన క్యాంప్ కార్యాలయంలో నగరంలో జరుగుతున్న డోర్ టు డోర్ ఓటర్ సర్వే పై మంగళవారం సమీక్షించారు. బిఎల్‌ఓలు ఓటర్ సర్వే పక్కాగా చేపట్టాలని, ప్రధానంగా ఒకే డోర్ నంబర్‌లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వాటిని ప్రత్యేకంగా పరిశీలించాలని ఆదేశించారు. సర్వే విధుల్లో ఎక్కడా వాలంటీర్లకు కేటాయించొద్దని స్పష్టం చేశారు. బిఎల్‌ఓలు గుర్తింపు కార్డులు ధరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు కూడా తమ ఇంటి వద్దకు ఓటర్ సమాచారం కోసం వచ్చే బిఎల్‌ఓలకు తగిన సమాచారం అందించి సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ పెద్ది రోజా, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు కోసం సహకరించాలి..

స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ రావడంలో ప్రతి ఒక్కరూ భాధ్యత తీసుకోవాలని, ప్రజలు కూడా తమ అభిప్రాయాలను ఆన్‌లైన్‌లో ప్రత్యేక యాప్ ద్వారా తెలియచేసి నగరానికి మెరుగైన ర్యాంక్ రావడంలో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. మంగళవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, ఎంహెచ్‌ఓ, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజలు నేరుగా mygov platform, swacchata app, ss2023 vote for your city app, ss2023 vote for your city web ద్వారా ఫోన్‌కు వచ్చే ఓటీపీని ఇంటి వద్దకు వచ్చే జిఎంసి వాలంటీర్లు, కార్యదర్శులకు తెలిపి అభిప్రాయాలను తెలియచేయాలన్నారు. ఇది ప్రతి ఏడాది కేంద్రం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజల అభిప్రాయం కోసమే ఓటీపీ అని, అపోహలకు గురికావద్దని తెలిపారు.

పెయింటింగ్ పనులు కేటాయించండి

మేయర్‌కు ఆర్ట్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

పెయింటింగ్ కళాకారులకు జిఎంసి నుండి తోడ్పాటు అందించటానికి చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు చెప్పారు. మంగళవారం ది పెయింటింగ్ (ఆర్ట్స్) వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేయర్ క్యాంపు కార్యాలయంలో కలిసి జిఎంసి చేపట్టే పనులను తమకు కేటాయించాలని కోరారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో జిఎంసి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో పెయింటింగ్ పనులను ది పెయింటింగ్(ఆర్ట్స్) వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కేటాయించటానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని అధికారులకు ఆదేశించామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఆర్.వినోద్ చౌదరి, సిహెచ్.కళ్యాణ శ్రీనివాసరావు, అధ్యక్షుడు వి.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి వి.రాజేష్, కోశాధికారి బి.రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

హైదరాబాద్ నుండి అమరావతికి పాదయాత్ర

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ తొమ్మిది రోజులుగా హైదరాబాద్ నుంచి అమరావతికి చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఉదయం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుంది. బ్యారేజీ వద్ద అమరావతి జెఎసి నాయకులు జంగాల సాంబశివరావు తదితరుల ఆధ్వర్యంలో పాదయాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని సాధన కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ కొలికలపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్-5 జోన్‌లో నిర్మాణాలపై తీర్పును హైకోర్టు రిజర్వు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం పనులు కొనసాగించడం అన్యాయమన్నారు. అక్రమంగా నిర్మాణ పనులు చేపట్టిన ప్రభుత్వ వైఖరిని ప్రతిఒక్కరూ నిరసించాలని కోరారు. అక్రమంగా నిర్మాణాలు చేస్తూ పేదల హక్కులను హరిస్తున్నారన్నారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలోని వెంకటేశ్వరస్వామి గుడి వరకు తమ పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో వి.పీటర్‌పాల్, కె.నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు. బ్యారేజీ వద్ద మాజీ ఎంపీ మాగంటి బాబు మద్దతు తెలిపారు.

మాట్లాడుతున్న కాలేజీ సెక్రెటరీ-కరస్పాండెంట్ కెవి బ్రహ్మం

జాబ్‌మేళాలో 198 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కళాశాల కెరీర్ గైడన్స్-ప్లేసెమెంట్ సెల్, మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎబిపి మనోహర్ మంగళవారం తెలిపారు. 280 మంది విద్యార్థులు పాల్గొనగా ఉద్యోగాలకు 198 మంది ఎంపికైనట్లు చెప్పారు. హెచ్‌డిఎఫ్‌సి, అపోలో, హెటేరో, క్రోమో, జియో, యాక్సిస్ బ్యాంక్, ఏఫ్రానిక్స్, హెచ్‌డిబి బ్యాంక్, ఫిన్ కేర్ బ్యాంక్, ఫ్లిప్ కార్ట్, షాపర్స్ స్టాప్ కంపెనీ ప్రతినిధులు, కళాశాల పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, మ్యాజిక్ బస్ ప్రోగ్రామ్ అధికారి సి.హెచ్.మోహన్, కెరీర్ గైడెన్స్-ప్లేసెమెంట్ సెల్ కన్వీనర్ సుధాకర్, సభ్యులు సురేష్ కుమార్, శ్రీనివాసరావు, చంద్ర ఎంపికలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ - కరెస్పాండంట్ కెవి.బ్రహ్మం మాట్లాడుతూ చదువుతో పాటు ఉద్యోగ అవకాశాలు కలిపించడం తమ కాలేజీ లక్ష్యమన్నారు. విద్యార్థులు కష్టపడే స్వభావన్ని అలవరచుకోవాలని, నాయకత్వ లక్షణాలతో పాటు అభివ్యక్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త విషయాలు తెలుసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

ప్రమోషన్లలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి

అడ్డుపడితే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

యూనియన్ పెదనందిపాడు మండలం నూతన కమిటీ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

అంగన్వాడీ హెల్పర్ల ప్రమోషన్‌లలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని, హెల్పర్లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమా సుష్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పెదనందిపాడులోని కొత్తపాలెం స్కూల్లో యూనియన్ మండల సదస్సు మంగళవారం నిర్వహించారు. సదస్సుకు శ్రీదేవి అధ్యక్షత వహించగా రమా సుష్మా మాట్లాడుతూ జిల్లాలో అనేక చోట్ల ప్రజాప్రతినిధుల జోక్యం వల్ల హెల్పర్ల నుండి టీచర్లకు ప్రమోట్ చేసే జీవోని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. హెల్పర్ల ప్రమోషన్లు పోరాడి సాధించుకున్న చట్టబద్ధమైన హక్కు అని చెప్పారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ మాట్లాడుతూ అర్హుల ప్రమోషన్‌కు రాజకీయ జోక్యంతో అడ్డుపడితే యూనియన్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆ తర్వాతే వర్కర్ల విధులు గురించి మాట్లాడాలని హితవు పలికారు. ప్రాజెక్టు అధ్యక్షులు ప్రేమలీల, కార్యదర్శి పద్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ప్రీ స్కూల్ పిల్లలకు అమ్మ ఒడి, యూనిఫామ్ ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో వారికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని, 2017 నుండి పెండింగ్లో ఉన్న టీఏ బిల్లులు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు, చిన్న పిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శివపార్వతి, కార్యదర్శిగా యు.శ్రీదేవి, కోశాధికారిగా సైదాని, ఉపాధ్యక్షులుగా కాకుమాను ధనలక్ష్మి, సునంద, సహాయ కార్యదర్శులుగా వెంకటలక్ష్మి, రమాదేవి, మరో ఐదుగురు సభ్యులు ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న డ్వామా పిడి యుగంధర్ కుమార్

ఆ పొరపాటు మళ్లీ చేయొద్దు

ప్రజాశక్తి-దుగ్గిరాల

సోషల్ ఆడిట్లో చిన్న పొరపాట్లు కూడా లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని డ్వామా పీడీ యుగంధర్ కుమార్ అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనుల 16వ విడత సోషల్ ఆడిట్‌ను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం చేపట్టగా పీడీ పాల్గొన్నారు. 2.60 లక్షల పని దినాలకు గాను రూ.6.47 కోట్లు వేతనాలు రూ.2.50 కోట్ల బిల్డింగ్, మెటీరియల్స్‌కు వినియోగించినట్లు తెలిపారు. నాటిన మొక్కలు చనిపోవడం, దుగ్గిరాల సచివాలయ నిర్మాణం కోసం తెచ్చిన 100 బస్తాల సిమెంటు పెద కొండూరులో వాడటంపై ప్రధానంగా చర్చించారు. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి డి.సంతోష రూపం వాణి, జెడ్‌పిటిసి ఎం.అరుణ, డివిఒ విజయలక్ష్మి, ఎంపిడిఒ కుసుమ శ్రీదేవి, ఎస్ఆర్‌పి రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ ఎం.లక్ష్మీనారాయణ

శిక్షణతో మెరుగైన విద్యాబోధన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మెరుగైన బోధనా విధానాలు ద్వారా విద్యార్థుల విద్యా నాణ్యతను పెంచడానికి స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులు దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక మారీస్‌పేట నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నూతన విద్యావిధానాలు ద్వారా ఉపాధ్యాయులు పనితీరును సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం 2023-24 విద్యా సంవత్సరానికి నెలలో రెండ్రోజులపాటు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ ఎమ్‌డి బషీర్ అహ్మద్ చెప్పారు. రిసోర్స్ పర్సన్‌గా ఎస్‌కె షరీఫ్, క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్‌గా కె శ్యాంబాబు, సిహెచ్ శ్రీదేవి వ్యవహరిస్తారని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మంగళగిరి

పెదకూరపాడు మండలం గారపాడుకు చెందిన చేనేత కార్మికుడు సిహెచ్ లెనిన్ ప్రమాదంలో మృతి చెందారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.25 వేల ఆర్థిక సాయాన్ని సమకూర్చారు. ఈ మొత్తంతోపాటు నిత్యావసర సరుకులను మృతుని కుటుంబానికి వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.మల్లేశ్వరరావు, ఇతర నాయకులు మంగళవారం అందించారు.

సాయం అందిస్తున్న మల్లేశ్వరరావు తదితరులు

సామూహిక అత్యాచారం ఘటనలో కఠిన చర్యలు

బాధిత బాలికకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పరామర్శ

ప్రజాశక్తి - గుంటూరు

అధికారులతో మాట్లాడుతున్న శంకర్ నాయక్

మంగళగిరిలో 11 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనలో కఠిన శిక్షలు పడేలా చూస్తామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ఈ ఘటనలో వివరాలు, బాధిత కుటుంబానికి అందుతున్న సహాయంపై గిరిజన సంక్షేమ శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఆయన సమీక్షించారు. అనంతరం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికపై ఈనెల 21వ తేదీన సామూహిక అత్యాచారం జరిగినట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని, నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. వారికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. బాధిత బాలికకు చికిత్స అనంతరం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వసతి కల్పించి, పాఠశాలలో చేర్పించాలని అధికారులకు సూచించామని చెప్పారు. బాలిక తల్లిదండ్రులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదని, సత్వరం జారీ చేసి పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ఇంటి స్థలం, ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమం శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. బాధిత బాలికకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా కింద రూ.లక్ష ఆర్థిక సాయాన్ని దశల వారీగా అందిస్తుందని, మొదటి దశలో రూ.25 వేలు ఇచ్చేలా ఐసిడిఎస్ అధికారులకు సూచించామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, డీఎస్పీ కెసిహెచ్ రామా రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, తూర్పు మండల తహశీల్దారు నగేష్, మంగళగిరి సిఐ అంకమ్మరావు, కొత్తపేట సిఐ ఎస్‌కె.అన్వర్‌బాషా, దిశ లాయర్ విజయలక్ష్మి, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

తొలిదశ పైర్లకు ముసురు ముప్పు

- 10-20 రోజుల దశలో పత్తి మొక్కలు
- మిర్చి విత్తనం వేసిన వెంటనే వానలు
- కుళ్లిపోతాయేమోనని రైతుల్లో ఆందోళన

పెదకూరపాడులోని పత్తి పొలంలో నిలిచిన వర్షపు నీరు, మిర్చి విత్తనాలు నాటుతున్న కూలీలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పల్నాడు జిల్లాను ఒకవైపు వర్షాభావం పట్టి పీడిస్తుంటే మరోవైపు పల్నాడు జిల్లాలోనే పెదకూరపాడులో అధిక వర్షం పత్తి, మిర్చి పైర్లకు చిక్కులు తెస్తోంది. నాలుగు రోజులుగా వీడని వర్షం, సూర్యుడు అసలు రాకపోవడంతో సాగు ప్రారంభ దశల్లో ఉన్న పొలాల్లో నీరు నిలుస్తున్నాయి. పెదకూరపాడు మండలంలో ఇప్పటి వరకు 10 వేల ఎకరాల్లో పత్తి, మరో 10 వేల ఎకరాల్లో మిర్చి సాగవుతున్నట్లు అధికారుల అంచనా. పత్తిపైరు 10-20 రోజుల మధ్యలో ఉంది. మొక్క తొలి దశ కావడంతో అరక దున్నితే మొక్కలు కదుతాయని ఇంత వరకూ అంతర్ కృషి ఏమీ చేయలేదు. అయితే తాజా వర్షాలతో పత్తి పొలాల్లో కలుపు పెరిగే అవకాశం ఉంది. దీంతోపాటు పల్లపు ప్రాంతాల్లోని మొక్కలూ కుళ్లిపోతాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.10 వేల వరకూ ఖర్చు చేశారు. కౌలు కోసం మరో రూ.10-15 వరకూ ఉంది. గతేడాది కూడా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. తొలుత అధిక వర్షాలు, తర్వాత గులాబీ రంగు పురుగుతో పైరు దెబ్బతిని రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది.

ఇదిలా ఉండగా మిర్చి సాగుకు కొంతమంది రైతులు నర్సరీల నుండి నారు తెచ్చుకోవడం కాకుండా సొంతంగా విత్తనాలు తెచ్చుకుని తమ పొలాల్లోనే నారు పెంచుకుంటున్నారు. ఇవి కూడా నాలుగు నుండి పది రోజుల వ్యవధిలో ఉన్నాయి. విత్తనాలు నాటినప్పటి నుండి ముసురు పట్టుకోవడంతో గింజలు మొత్తం దెబ్బతింటాయేమోనని రైతులు భయపడుతున్నారు. పొడి వాతావరణంలోనే విత్తనాలు బాగా మొలకెత్తుతాయని, తాజా వానలతో అధిక శాతం విత్తనాలు పాడవుతాయని రైతులు తమ గతానుభవాలను గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికే విత్తనాలను ఎంఆర్‌పికి మించి వ్యాపారులు అమ్మడంతో రైతులు ఎకరాకు రూ.10 వేల నుండి రూ.30 వేల వరకూ వెచ్చించి విత్తనాలు కొనుగోలు చేశారు. ఇది కాకుండా కౌలు మరో రూ.20-30 వేల వరకూ ఉంది. ఇంత చేసి మొలకలు రాకపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన పడుతున్నారు. అయితే తాజా వర్షాలతో పెద్దగా నష్టమేమీ ఉండకపోవచ్చని మండల వ్యవసాయాధికారి శాంతి చెప్పారు. వర్షం తగ్గిన వెంటనే నీటిని బయటకు పంపాలని, అరకలు దున్నాలని సూచించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాలి
- సెప్టెంబర్ నాటికి తరగతి గదుల నిర్మాణం పూర్తవ్వాలి
- అమ్మఒడి జమవ్వని వారి వివరాలు సేకరించండి
- అధికారులతో సమీక్షలో గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా వుంచడంతో పాటు శుద్ధి చేసిన తాగునీటిని సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని వైద్యారోగ్యశాఖ, పంచాయతీ, మున్సిపల్ శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాఠశాలల్లో నాడు-నేడు పనులు, మహిళా శిశు సంక్షేమం, ఇతర అభివృద్ధి సంక్షేమ పథకాలపై కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో జ్వరాలు, అతిసార, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, ఇతర అంటు వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని, చెత్తను రోజూ సేకరించి డంపింగ్ కేంద్రాలకు తరలించాలని చెప్పారు. రక్షిత నీటి సరఫరా పథకం ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకొకసారి శుభ్రం చేయాలని, నీటిని క్లోరినేషన్ చేయాలని అన్నారు. రక్షితనీటి సరఫరా పథకం పైపు లైన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి లీకేజీలుంటే మరమ్మతులు వెంటనే నిర్వహించాలని, పబ్లిక్ కుళాయిల వద్ద చేతి పంపుల వద్ద అపరిశుభ్రత లేకుండా నిరంతరం పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించారు. నివాస ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా కరపత్రాలు, పోస్టర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. జెవికె కిట్లను విద్యార్థులు రోజు స్కూల్‌కు తీసుకొచ్చేలా చూడాలని, విద్యార్థులందరు మధ్యాహ్న భోజనం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, మన బడినాడు-నేడు రెండో దశ క్రింద చేపడుతున్న మౌలిక వసతుల కల్పన పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారుల్ని ఆదేశించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలను సెప్టెంబర్ నాటికి పూర్తయ్యేలా చూడాలన్నారు. అమ్మఒడి నిధులు జమకాని వారి వివరాలను సేకరించి వారి ఖాతాలకు జమయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, సిపిఒ శేషశ్రీ, ఐసిడిఎస్ పీడీ మనోరంజని, డిఇఒ శైలజ, డిపిఒ కేశవరెడ్డి, డిఎం అండ్ హెచ్ డాక్టర్ శ్రావణబాబు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఇ.అన్నపూర్ణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కెఎల్‌యులో ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

కెఎల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. కెఎల్ యూనివర్సిటీలో వరుస ఆత్మహత్యలు జరుగుతున్నా అక్కడ ఏం జరుగుతుందో ఇంత వరకూ బయటపెట్టలేదని పేర్కొన్నారు. గత సంవత్సర కాలం నుండి నెలల తేడాతో విద్యార్థులు వరుసగా ఆత్మహత్య చేసుకున్నారని, దీనిపై ప్రభుత్వంగానీ, అధికారులుగానీ ఇంత వరకూ స్పందించలేదని విమర్శించారు. ఈ అంశంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి, కారణాలు తేల్చాలని కోరారు.

30న రాజనారాయణ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చియార్డు చైర్మన్ పదవిని నాలుగేళ్లుగా బీసీలకే కేటాయిస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. యార్డుకు నూతన చైర్మన్‌గా నియమితులైన నిమ్మకాయల రాజనారాయణతో వెళ్లి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని మంగళవారం కలిశారు. ఈనెల 30న రాజనారాయణ ప్రమాణస్వీకారం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ బీసీలకు ప్రత్యేకంగా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్‌ను వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మొత్తం 137 కార్పొరేషన్లకు సంబంధించి 484 పదవులిస్తే అందులో 243 బీసీలకు ఇచ్చినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి మండలిలో 70 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చోటు కల్పించినట్లు చెప్పారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి - తెనాలి రూరల్

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం తెనాలి పట్టణంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. విద్యార్థి సంఘం నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి కొన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలను మూయించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పి.వెంకటేష్ మాట్లాడుతూ అమ్మబడి, వసతి దీవెన, విద్యాదీవెన వంటివి సకాలంలో చెల్లించాలన్నారు. తెనాలిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నెలకొల్పాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, వసతి గృహాల్లో విద్యార్థులకు కాస్మెటిక్ ఛార్జీలు చెల్లించాలని, రాష్ట్రంలో 35 వేలకు పైగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి బంద్‌లో వై.గోపి, ఎం.అభిషేక్, ఎల్.బాలన వ్యశీ, ఇ.జీవన్, కె.రాజేష్, డి.హరికృష్ణ పాల్గొన్నారు.